teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 59 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 3 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## పీఎం కిసాన్ 20వ విడత విడుదల

మొత్తం రూ. 20వేల కోట్లకు పైగా నిధులను రిలీజ్
దేశ వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రూ. 2వేలు చొప్పున జమ



04

## సైబర్ మోసాలు






బ్యాంకు సంబంధిత మోసాలు నాటకీయంగా పెరిగాయి. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2025/26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో దాదాపు ఎనిమిది రెట్లు పెరిగాయని ఆర్బీఐ నివేదించింది. 2024లో సైబర్ నేరాల కారణంగా భారతదేశం రూ.22,842 కోట్లు కోల్పోయిందని ఢిల్లీకి చెందిన టెక్ కంపెనీ డేటాలీడ్స్ తన నివేదికలో తెలిపింది.

### సైబర్ నేరాలతో రూ.22,842 కోట్లు కోల్పోయిన భారత్

- టెక్ కంపెనీ డేటాలీడ్స్ నివేదికలో వెల్లడి
- ఎనిమిది రెట్లు పెరిగిన సైబర్ మోసాలు
- ఆర్బీఐ నివేదికలో వెల్లడి
- పెరిగిన సైబర్ క్రైమ్ ఫిర్యాదుల సంఖ్య
- 2024లో దాదాపు ఇరవై లక్షలు నమోదు

.. వివరాలు 2లో





## రిజిస్టర్డ్ పోస్ట్ ఇకపై చరిత్ర

భారత పోస్టల్ విభాగంలో చారిత్రాత్మక నిర్ణయం
రిజిస్టర్డ్ పోస్ట్ సేవలు స్పీడ్ పోస్ట్‌లో విలీనం
సులభతర పోస్టల్ సేవలే లక్ష్యం
దేశంలోని అన్ని పోస్ట్‌మాస్టర్లకు ఆదేశాలు

02



## మళ్లీ దంచికొట్టనున్న వర్షాలు

రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం
బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి
ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడి

02



హిమాచల్ టూరిజంపై
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఆదాయాన్ని ఆర్జించడానికి ప్రాధాన్యత ఇవ్వకూడదు
సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం

.. వివరాలు 2లో



## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

నిరాధార ఆరోపణల నేపథ్యంలో కోర్టు ఆదేశాలు
ప్రజాప్రతినిధుల కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ
మంత్రి కొండా సురేఖకు భారీ షాక్

.. వివరాలు 2లో




చెత్త సమస్యల పరిష్కారానికి
## వాట్సాప్ సేవలు

జీహెచ్ఎంసీ యాప్‌తో పాటు వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు
మరింత సౌకర్యం కల్పించేందుకు జీహెచ్ఎంసీ నిర్ణయం

.. వివరాలు 4లో



## మంత్రి పదవి వద్దని నేను అధిష్ఠానానికి చెప్పలేదు

కేంద్ర మంత్రి పదవిపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
తనను గుర్తించి హైకమాండ్ ఏ బాధ్యత ఇచ్చినా నిర్వహిస్తా
ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం

02

## క్రీడలను ప్రోత్సహించడం మా ప్రభుత్వ విధానం

క్రీడాకారుల స్ఫూర్తిని పెంపొందించాలి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): క్రీడలను ప్రోత్సహించడం మా ప్రభుత్వ విధానం అని క్రీడా విధానంలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి క్రీడాకారుల స్ఫూర్తిని పెంపొందించాలని తెలంగాణ రాష్ట్రంలో క్రీడా పాలసీని-2025 తీసుకువచ్చామని ముఖ్యమంత్రి

మిగతా 2 లో




## హస్తిన యాత్రలో రేవంత్‌రెడ్డి అర్ధశతకం

రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాక ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారు
ఎక్స్ వేదికగా కేటీఆర్ సంచలన పోస్ట్
ఢిల్లీ యాత్రలకు రాష్ట్రానికి సంబంధంలేదంటూ ఆరోపణలు

హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ పోస్టులో

మిగతా 2 లో

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేసులో వెలుగులోకి
## సంచలన నిజాలు

కస్టడీ విచారణలో వెలుగులోకి షాకింగ్ విషయాలు




హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కేసులో సంచలన నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. కస్టడీ విచారణలో షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పేరుతో పేదింటి

మిగతా 2 లో



## ఉద్యోగ క్యాలెండర్‌కు ప్రథమ వర్ధంతి

ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి ఏడాది పూర్తి
ఉద్యోగాల నోటిఫికేషన్లపై మండిపడుతున్న నిరుద్యోగులు

04

## బనకచర్ల ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

బీఆర్ఎస్, టీడీపీ కలిసి కుట్రలు చేయబోతున్నారు
ఆరోపించిన డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, టీడీపీ

మిగతా 2 లో

కాళేశ్వరం కమిషన్ నివేదికపై
## కీలక సమావేశం

నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్కుమార్ భేటీ
ఈ నెల 4న కమిషన్ నివేదికపై చర్చించనున్న మంత్రివర్గం



హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ నివేదికపై నేడు సచివాలయంలో కీలక సమావేశం జరగనుంది. నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ కానున్నారు. అంతే కాకుండా

మిగతా 2 లో

# సైబర్ మోసాలు







తెలంగాణ బ్యూరో, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): బ్యాంకు సంబంధిత మోసాలు నాటకీయంగా పెరిగాయి. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2025/26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో దాదాపు ఎనిమిది రెట్లు పెరిగాయని RBI నివేదించింది. 2024లో సైబర్ నేరాల కారణంగా భారతదేశం రూ. 22,842 కోట్లు కోల్పోయిందని ఢిల్లీకి చెందిన టెక్ కంపెనీ డేటాలీడ్స్ తన నివేదికలో తెలిపింది. రాష్ట్ర మరియు కేంద్ర చట్ట అమలు సంస్థల మధ్య సంబంధాలు ఏర్పరుచుకునే సమాఖ్య సంస్థ అయిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, I4C, ఈ సంవత్సరం భారతీయులు రూ. 1.2 లక్షల కోట్లకు పైగా నష్టపోతారని అంచనా వేసింది. గత సంవత్సరం డిజిటల్ నేరస్థులు మరియు మోసగాళ్ళు దొంగిలించిన మొత్తం 2023లో ఉన్న రూ. 7,465 కోట్ల కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ అని డేటాలీడ్స్ 'కాంటౌర్స్ ఆఫ్ సైబర్ క్రైమ్ పెర్సిస్టెంట్ అండ్ ఎమర్జింగ్ రిస్క్ ఆఫ్ ఆన్‌లైన్ ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ అండ్ డీప్‌ఫేక్స్ ఇన్ ఇండియా' అనే వ్యాసంలో పేర్కొంది. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల సంఖ్య కూడా అదేవిధంగా పెరిగింది. 2024 లో దాదాపు ఇరవై లక్షలు నమోదయ్యాయి, ఇది అంతకు ముందు సంవత్సరం 15.6 లక్షల నుండి మరియు 2019 లో నమోదైన దానికంటే పది రెట్లు ఎక్కువ. భారతదేశంలోని డిజిటల్ మోసగాళ్ళు తెలివిగా మారుతున్నారు. దాదాపు 290 లక్షల మంది నిరుద్యోగులు ఉన్న దేశంలో, వారి ర్యాంకులు పెరుగుతున్నాయి.

**సైబర్ నేరాలు గత మూడు సంవత్సరాలుగా ఎందుకు అంతగా పెరిగాయి?**

డిజిటల్ చెల్లింపు విధానాల వినియోగం పెరగడం వల్ల – అంటే, Paytm మరియు PhonePe వంటి స్మార్ట్‌ఫోన్–ఆధారిత సేవలు – మరియు WhatsApp మరియు Telegram వంటి మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా, ఆర్థిక వివరాలను ఆన్‌లైన్‌లో పంచుకోవడం మరియు ప్రాసెస్ చేయడం వల్ల. వాస్తవానికి, డిజిటల్ చెల్లింపుల విలువ 2013లో దాదాపు రూ. 162 కోట్ల నుండి జనవరి 2025 నాటికి రూ. 18,120.82 కోట్లకు పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా జరిగే అటువంటి చెల్లింపులలో దాదాపు సగం భారతదేశం వాటానే కలిగి ఉంది. కోవిడ్ సమయంలో ప్రభుత్వం కరెన్సీ నోట్లతో సంబంధాన్ని తగ్గించడానికి పేటీఎం వంటి UPI యాప్‌లకు మారాలని ఒత్తిడి చేసింది, దీని ద్వారా వైరస్ వ్యాప్తి చెందుతుంది. నేడు భారతదేశంలో ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు మొత్తం రంగాలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి – బ్యాంకింగ్ నుండి బీమా వరకు మరియు ఆరోగ్య సంరక్షణ నుండి రిటైల్ వరకు స్కామ్‌లను ఉపయోగిస్తున్నాయి.

**వివిధ రకాల మోసాలు**

బ్యాంకు సంబంధిత మోసాలు నాటకీయంగా పెరిగాయి. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2025/26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో దాదాపు ఎనిమిది రెట్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదించింది. ఇలాంటి సంఘటనలలో ప్రభుత్వ రంగ బ్యాంకు ఖాతాదారులే ఎక్కువగా నష్టపోయారు. వారు మొత్తం రూ. 25,667 కోట్లు కోల్పోయారు.

**బీమా రంగ మోసాలు కూడా సర్వసాధారణం.**

వీటిలో జీవితం, ఆరోగ్యం, వాహనం మరియు సాధారణం ఉన్నాయి మరియు సైబర్ నేరస్థులకు పెరుగుతున్న లాభదాయకమైన ఎంపికగా మారుతున్నాయి, ముఖ్యంగా బీమా కంపెనీలు కస్టమర్లను యాప్ ఆధారిత సేవలను ఎంచుకోవాలని కోరుతున్నందున సైబర్ బారిన పడుతున్నారు. ఇందులో, అన్ని ఇతర స్కామ్‌లలో మాదిరిగానే, గుర్తింపు పొందిన బ్రాండ్ పేర్లైన HDFC, Kotak, Royal Sundaraman, Shriramలను ఉపయోగించడం సర్వసాధారణం మరియు సాధారణంగా WhatsApp లేదా మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రారంభ సంప్రదింపు సమయంలో లోగోలు తరచుగా ప్రముఖంగా ప్రదర్శించబడతాయి.

**సాధారణ డిజిటల్ మోసాలు:**

ఫిషింగ్ సందేశాలు: SMS లేదా వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా, అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ ఇ-కామర్స్ సైట్‌ల నుండి 'బహుమతి విజయాలు' లేదా 'తిరిగి చెల్లింపులు' అందిస్తాయి. ఇవి UPI IDలు లేదా క్రెడిట్ కార్డ్ నంబర్‌ల వంటి సున్నితమైన సమాచారాన్ని పొందడానికి వేచి ఉన్న మోసగాళ్ల వైపు వ్యక్తులను మళ్లిస్తాయి.

**నకిలీ ఉత్పత్తి జాబితాలు**

'ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌ల'లో ప్రసిద్ధ వస్తువులు అవాస్తవికంగా తక్కువ ధరలకు జాబితా చేయబడతాయి. కొనుగోలుదారు ముందుగానే చెల్లిస్తాడు మరియు విక్రేత అదృశ్యమవుతాడు.

**స్కామర్లు ఎక్కడ దాడి చేస్తారు?**

వాట్సాప్‌లో, చాలా తరచుగా. I4C డేటా ప్రకారం, 2024 జనవరిలో మాత్రమే WhatsAppలో 15,000 కి పైగా ఫైనాన్స్ సంబంధిత సైబర్ క్రైమ్ ఫిర్యాదులు నమోదయ్యాయి. ఫిబ్రవరిలో దాదాపు 14,000 మరియు మార్చిలో మరో 15,000 ఫిర్యాదులు నమోదయ్యాయి. టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మరియు యూట్యూబ్ కూడా ఆ జాబితాలో ఉన్నాయి.

## హిమాచల్ టూరిజంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): హిమాచల్ ప్రదేశ్ టూరిజంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అనియంత్రిత నిర్మాణాలు చేపడుతూ పర్యాటకులు భారీగా రావడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాన్ని ఆర్జించడానికి ప్రాధాన్యత ఇవ్వకూడదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. త్వరగా చర్యలు తీసుకోకపోతే హిమాయాల రాష్ట్రం దేశపటం నుండి అదృశ్యమయ్యే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించింది. ఇటీవలి కాలంలో రాష్ట్రం అనేక ప్రకృతి వైపరీత్యాలను చూసిందని వరదలు పోటెత్తడం, పర్వతాలు విరిగిపడటం, కొండచరియలు విరిగిపడటం లాంటివి ఎన్నో జరిగాయని గుర్తు చేసింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇల్లు, భవనాలు కూలిపోవడం ద్వారా వందలాది మంది మరణించారని తెలిపింది. ఈ పరిణామాలన్నింటికీ మానుషులే కారణమని జస్టిస్ జెబి పార్డివాలా మరియు మహాదేవ్ లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఇవి మానవుల వల్లనే వచ్చాయని, ప్రకృతికి ఆపాదించడం సరికాదని అభిప్రాయపడింది. ప్రకృతి హిమాచల్ ప్రదేశ్ కు అపారమైన అందాన్ని ఇచ్చిందని, సహజ సౌందర్యాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం దీనిని పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించేందుకు నాలుగు లైన్ల రోడ్డును నిర్మించడం ప్రారంభించింది. ఈ రోడ్లు నిర్మించడానికి, పర్వతాలను నరికివేయడానికి భారీ యంత్రాలు ఉపయోగించారు. దాని వల్లనే ఈ ప్రదేశం యొక్క సహజ సమతుల్యత క్షీణించిందని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

హైదరాబాద్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): మంత్రి కొండా సురేఖకు భారీ షాక్ తగిలింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్‌తో పాటు సమంత విడాకుల వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు పోలీసులను ఆదేశించింది. కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాను బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఈ నెల 21 లోపు నిందితురాలికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. అంతేకాదు మంత్రి కొండా సరేఖ తరుపు న్యాయవాది వ్యక్తం చేసిన అభ్యంతరాలను సైతం కోర్టు తోసిపుచ్చింది. కేటీఆర్ చేసిన ఫిర్యాదు ఊహాగానాల ఆధారంగా ఉందని, సరైన సమాచారం లేదని, ఫిర్యాదు చేసిన పోలీస్ స్టేషన్ పరిధి తదితర అంశాలపై వారు లేవనెత్తిన అంశాలను కోర్టు తోసిపుచ్చింది. కొండా సురేఖ చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ పోగుల చేసిన వాదనతో ఏకీభవించిన కోర్టు, నిందితురాలిపై కేసు నమోదు చేయవచ్చని తేల్చిచెప్పింది.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కీలక సమావేశం

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 4వ తేదీన కమిషన్ నివేదికపై మంత్రివర్గం సైతం చర్చించనుంది. ఇదిలా ఉంటే శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందిన సంగతి తెలిసిందే. నివేదికలోని అంశాలపై సీఎం రేవంత్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు సీఎస్‌తో చర్చించారు. నివేదిక అధ్యయనం కోసం ఓ కమిటీని కూడా వేశారు. నివేదికలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మాణంలో అక్రమాలకు పాల్పడినట్టు తేలిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ దోషి అని కమిషన్ తేల్చిందని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. వారికి శిక్ష తప్పదని అన్నారు. ఈ క్రమంలో ఏం జరుగుతుందా అనే ఉత్కంఠ నెలకొంది.

## హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారని ఆరోపించారు. ఈయన ఢిల్లీ యాత్రలకు తెలంగాణకు ఏ సంబంధం లేదు. కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు. మొదటి పని – ఫ్లైటు టికెట్ బుక్ చేయడం!, రెండో పని – ఢిల్లీకి పోవడం!, మూడో పని – ఖాళీ చేతులతో తిరిగి రావడం! అని కేటీఆర్ రాసుకొచ్చారు. ఇక, రైతన్నలు ఇబ్బందులను తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదని కేటీఆర్ పేర్కొన్నారు. సాగు నీళు రావు, తాగునీళ్లు లేవు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు అని మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు– రైతు భరోసా రాలేదు తులం బంగారం ఊసు లేదు .. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు – గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు దిగుతున్నాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారి కాదు రెండు సార్లు కాదు 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర రేవంత్ రెడ్డి. తెచ్చింది ఏమీ లేదు! అని కేటీఆర్ ఆరోపించారు. శుష్కప్రియాలు శూన్య హస్తాలు, అయిననూ పోయి రావలె హస్తినకు! కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి? అని ప్రశ్నించారు. నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు అని మండిపడ్డారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



కలిసి తెలంగాణపై కుట్రలు చేయబోతున్నాయని ఆరోపించారు. ఏపీ మంత్రి లోకేష్‌ను కేటీఆర్ ఎందుకు సీక్రెట్‌గా కలిశారో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు కడుతుందని కేటీఆర్ బలంగా వాదిస్తున్నారు. దీనిపై తమకు చాలా అనుమానాలు ఉన్నాయని అన్నారు. వృథా జలాల కోసమే బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని నారా లోకేష్ అటున్నారు. అది కూడా కేటీఆర్‌తో రహస్య సమావేశం వార్త బయటకు వచ్చిన తర్వాతే అని అన్నారు. బీఆర్ఎస్ నేతలు తెలంగాణను ఏం చేద్దామనుకుం టున్నారో చెప్పాలని అడిగారు. బనకచర్లపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్లే జలాలు వృథాగా పోతున్నాయని చెప్పారు. వరద జలాల్లో నదీ పరివాహక రాష్ట్రాలకు వాటా ఉంటుందని గుర్తుచేశారు. బనకచర్ల విషయంలో తమ స్టాండ్ ఏంటో కేంద్రానికి స్పష్టంగా చెప్పాం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బనకచర్లను ఆపారని అన్నారు.

## మళ్లీ దంచికొట్టనున్న వర్షాలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో గత వారంరోజుల క్రితం వరకు వర్షాలు దంచికొట్టాయి. ముఖ్యంగా తెలంగాణ హైదరాబాద్ సహా అన్నిజిల్లాల్లో వర్షం పడింది. పలు ప్రాంతాల్లో నాలుగైదు రోజులు ఎడతెరిపి లేకుండా వానలు కురిశాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీరుచేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా రహదారులపైకి వర్షపు నీరు చేరి రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు తెరిపినివ్వడంతో ప్రజలు, రైతులు తమ పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే, మళ్లీ వర్షాలు దంచికొట్టబోతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగుతోందని, దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అదే సమయంలో ప్రస్తుతం అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే రెండు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. దీంతోపాటు ఆగస్టు 2నాటికి అండమాన్ నికోబార్ దీవులకు పశ్చిమంగా మరో అల్పపీడనం ఏర్పడనుందని, అది కూడా బలపడితే ఆగస్టు 5 తరువాత తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

వచ్చే నాలుగైదు రోజులు ఆకాశం మేఘావృతమై ఉంటుందని, గంటకు 30- 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, యాదాద్రి, వరంగల్, మహబూబ్ నగర్, ఆసిఫాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. శనివారం పలు జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వానలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## మంత్రి పదవి వద్దని నేను అధిష్ఠానానికి చెప్పలేదు



కరీంనగర్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): కేంద్ర మంత్రి పదవిపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను బండి సంజయ్ అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం చొప్పదండి నియోజకవర్గంలో పిల్లలకు ఉచితంగా సైకిళ్లను అందించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను మంత్రి పదవి వద్దని నేను అధిష్ఠానానికి చెప్పలేదని గుర్తు చేశారు. తనను గుర్తించి హైకమాండ్ ఏ బాధ్యత ఇచ్చినా నిర్వహిస్తానని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనేది బీజేపీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని కూడా బండి క్లారిటీ ఇచ్చారు. రైతును రాజు చేయడమే భారత ప్రధాని మోడీ లక్ష్యం అని గడిచిన 11 సంవత్సరాల్లో రైతుల కోసం రూ. 71 లక్షల కోట్లు ఖర్చు చేశామని గుర్తు చేశారు. అలాగే తన నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉచితంగా సైకిళ్లను అందజేస్తున్నానని, ఇకపై ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తూనే ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులు బాగా చదివి పదో తరగతిలో ఉత్తీర్ణులై మంచి మార్కులు సాధించిన వారికి ఉచితంగా స్కూటీలు ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేసులో వెలుగులోకి సంచలన నిజాలు

మొదటి పేజీ తరువాయి




ఆడబిడ్డలకు ఉచితంగా ఫెర్టిలిటీ సేవలు చేస్తామంటూ గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. ఏపీలోని పలు జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాలే టార్గెట్‌గా మెడికల్ క్యాంపులు నిర్వహించిన డాక్టర్ నమ్రత పేద మహిళలను గుర్తించింది. పేద మహిళల ఆర్థిక అవసరాలను గుర్తించి ఏజెంట్‌లు ట్రాప్‌లోకి లాగుతూ ఆర్థికంగా ఆశ చూపి పిల్లలను కన్న తర్వాత డబ్బులు ఇస్తామని ఎర వేసినట్లు పోలీసులు నిర్ధారించారు. విశాఖపట్నం, విజయవాడ కేంద్రంగా డెలివరీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. డెలివరీ అయిన తర్వాత డాక్టర్ నమ్రత బృందం నవజాత శిశువును తీసుకుని తల్లికి డబ్బులు ఇస్తున్నట్లు విచారణలో తేలింది. అలా నవజాత శిశువులను తీసుకొచ్చి డాక్టర్ నమ్రత బ్యాచ్ చైల్డ్ ట్రాఫికింగ్ పాల్పడుతోంది. సరోగసి ద్వారా అద్దె గర్భంలో పుట్టిందంటూ బాధిత దంపతులకు ఇస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్రమంగా సంపాదించిన డబ్బులతో హైదరాబాద్, ఏపీలో ఫామ్ హౌస్, భవన సముదాయాలు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. మియాపూర్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, యూసఫ్‌గూడతో పాటు చాలా ప్రాంతాల్లో భవన సముదాయాలు కొనుగోలు చేసినట్లు విచారణలో బయపడ్డాయి. సృష్టి సెంటర్ కేసులో ఏ3 కల్యాణి, A6 సంతోషి స్టేట్‌మెంట్లు విచారణలో కీలకంగా మారనున్నారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఏజెంట్స్ ద్వారా చైల్డ్ ట్రాఫికింగ్ పాల్పడ్డ డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోషిలే దగ్గరుండి నవజాత శిశువులను తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించినట్లు తేలింది. పోలీసుల విచారణలో డాక్టర్ నమ్రత అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

## క్రీడలను ప్రోత్సహించడం మా ప్రభుత్వ విధానం

మొదటి పేజీ తరువాయి



రేవంత్ రెడ్డి అన్నారు. మా విజన్ డాక్యుమెంట్ తెలంగాణ రైజింగ్ -2047 లో స్పోర్ట్స్ పాలసీని ఒక అధ్యాయంగా పెట్టామన్నామని చెప్పారు. శనివారం హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరిగిన ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ లో సీఎం పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి, ఒలింపిక్ పతక విజేత అభినవ్ బింద్రా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ -2025' ను సీఎం విడుదల చేశారు. పలు అంతర్జాతీయ క్రీడా సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని చదువులోనే కాదు క్రీడల్లోనూ యువత రాణించాలన్నారు. పీపీపీ పద్ధతిలో తెలంగాణ నూతన క్రీడా విధానం తీసుకువచ్చామని కార్పొరేట్ రంగంలో సక్సెస్ రేటు ఉన్నవారు, క్రీడల్లో మెడల్స్ సాధించిన వారిని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, వ్యవస్థలను నిర్వహించిన అనుభవం కలిగిన వారిని క్రోడీకరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక బోర్డును ఏర్పాటు చేసిందన్నారు.

**దిశ దశా లేకపోవడం వల్లే**

ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపవడం వల్లే యువత వ్యసనాలకు బానిస అవుతున్నారని సీఎం చెప్పారు. ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్లే మాదక ద్రవ్యాలు మన వైపు దూసుకు వస్తున్నాయన్నారు. పోరాట స్ఫూర్తి ఉన్న తెలంగాణ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, ప్రపంచంతోనే పోటీ పడి దేశానికి గొప్ప పేరు తేవాలని తెలంగాణకు నూతన క్రీడా పాలిసీని తీసుకువచ్చామన్నారు. క్రీడామైదానాలు పెళ్లిళ్లు చేసుకునే ఫంక్షన్ హాళ్లుగా లేదా సన్ బర్న్ ఈవెంట్ చేసుకునే వేదికగా మారిందన్నారు. ఈ విధానానికి స్వస్తి పలకాలని స్పష్టమైన క్రీడా విధానాన్ని, స్పోర్ట్స్, యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలనుకున్నట్లు చెప్పారు. ఎందరో గొప్ప గొప్ప క్రీడాకారులు హైదరాబాద్ నుంచే ఉన్నారని సీఎం చెప్పారు. అజారుద్దీన్, రవితాం, వీవీఎస్ లక్ష్మణ్, సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తీ మనవాళ్లేనన్నారు. చదువుల్లోనే కాదు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వహించడం వల్లే మొన్న జరిగిన ఒలింపిక్స్ గేమ్స్ చూశాక నేను స్పష్టంగా నిర్ణయించుకున్నాను.. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశం ఒక్క గోల్డ్ మెడల్ కూడా తెచ్చుకోకపోవడం నిజంగా మన దేశానికి మన జాతికి అవమానంగా ఇది భావిస్తున్న. ప్రపంచంతోనే పోటీ పడాలనుకుంటున్న భారత దేశం ఒలింక్ గేమ్స్ పతాకాల్లో 71వ స్థానంలో ఉండటం మనంతరం ఆలోచించాల్సిన సమయం అన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ జిల్లా, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, తాజా కూరగాయలనే వంటలలో వినియోగించాలన్నారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరును అందించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. హాస్టల్స్ లో రోజు అటెండెన్స్ తో పాటు వివిధ రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. హాస్టల్స్ లో సిబ్బంది ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి పాల్గొన్నారు.

# పాలిచ్చే సరైన విధానంపై గర్భిణీలకు అవగాహన కలిగించాలి

**డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎ.అప్పయ్య**




హనుమకొండ జిల్లా, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): తల్లిపాల ప్రాముఖ్యతపై, పాలిచ్చే సరైన విధానం పై గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కలిగించాలని, అలాగే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఇచ్చే సూచనలను తల్లులు పాటించాలని హనుమకొండ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎ.అప్పయ్య సూచించారు. ప్రతి సంవత్సరం తల్లిపాల ప్రాముఖ్యతపై ఒకటి ఆగస్టు నుండి ఏడు ఆగస్టు వరకు నిర్వహించడం జరుగుతున్నదనారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి జిఎంహెచ్ హనుమకొండ నందు తల్లిపాల వారోత్సవాల పై వైద్య ఆరోగ్యశాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ, సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో గర్భిణీ స్త్రీలు ,పాలిచ్చే తల్లులు మరియు నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ తల్లిపాల వలన బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది అని తల్లిపాలు బిడ్డ త్రాగడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఎదుగుదల సరిగా ఉంటుంది అని తెలిపారు.ఏ న్ మ్, ఆశ లు గృహ సందర్శన లేదా చెకప్ కు వచ్చినప్పుడు తగు సలహాలు సూచనలు, పాలు త్రాగించే సరి అయిన పద్ధతిని నేర్పించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ తల్లి బిడ్డకు ప్రసవంచిన మొదటి గంటలో ముర్రు పాలు తప్పకుండా పట్టించాలని, ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందటట్లు చూడాలని అన్నారు. తప్పనిసరిగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలుసుకొని బిడ్డకు ముర్రుపాలు అందిటట్లు చూడాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో నేర్పించే సరి అయిన విధానం , భంగిమలను పాటించాలన్నారు. బిడ్డకు మొదటి సంవత్సరం వచ్చేవరకు తప్పనిసరిగా కేవలం తల్లిపాలు పట్టించాలని తద్వారా బిడ్డలు పోషణలోపం ఏర్పడకుండా ఉంటుందన్నారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుభాష్ వివిధ అంశాలను సవివరంగా వివరించారు. అనిత రెడ్డి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు పాలిచ్చే తల్లులు డాక్టర్లు మరియు సిబ్బంది అందించే సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ సదస్సులో సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, కాకతీయ యూనివర్సిటీ పాలకమండ సభ్యులు శ్రీమతి అనితా రెడ్డి, ఇమ్యూనైజేషన్ అధికారి డా. మహేందర్ డా. సుభాష్, సిడిపిఓ విశ్వజ, డా గీత, డెమో అశోక్ రెడ్డి,పోషన అభియాన్ బృందం , హనుమకొండ మండల అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జనగామ కోర్టులో క్యాంటీన్ ప్రారంభించిన హైకోర్టు జడ్జి





జనగామ జిల్లా, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): సత్వర న్యాయంలో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకుగాను న్యాయవాదులు సహకరించాలని హైకోర్టు జడ్జి, జనగామ పోర్ట్ పోలియో జడ్జి జూకంటి అనిల్ కుమార్ అన్నారు. శనివారం జనగామ జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన క్యాంటీన్ మరియు జిరాక్స్ సెంటర్ ను ఆయన ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. వృత్తి పరంగా ఎదురయ్యే సవాళ్ళని ఎదుర్కొనే క్రమంలో కలిగే ఒత్తిడిని కోర్టు ఆవరణలో వదిలిపెట్టి ఇంటికి ప్రశాంతమైన మనసుతో వెళ్లాలని న్యాయవాదులకు సూచించారు. బార్ -బెంచ్ సమన్వయంతో పనిచేసి కేసులను స్పీడి డిస్పోజల్ చేయడంలో సహకరించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్లో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న కోర్టు నిర్మాణ పనులకు పరిపాలన అనుమతులు త్వరలోనే రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,సీనియర్ సివిల్ జడ్జిలు విక్రమ్, సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి శశి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దండబోయిన హరి ప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ప్రసాద రావు, జాన్ రెడ్డి,శ్రీరాం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, డిఫెన్స్ న్యాయవాది మంచాల రవీందర్ కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన పనులు సత్వరమే పూర్తి చేయాలి




జనగామ జిల్లా, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులు, ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పడం లాల్ నెగి జాయింట్ సెక్రటరీ(మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేషన్) అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన పడం లాల్ నెగి జాయింట్ సెక్రటరీ( మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేన్ ) శనివారం దేవాదుల ప్రాజెక్ట్ పనుల పురోగతి ని కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశామయ్యి పనులు ఏ ఏ పనులు ఏ దశలోఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,56 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు పనులు 85 శాతం పూర్తయ్యాయని త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. మొత్తం 3 విడతలుగా చేపట్టిన ఏడు ప్యాకేజి లకు సంబందించిన పనులు త్వరగా అయ్యేలా...క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ సమావేశం లో CWC డైరెక్టర్ శ్రీనివాస్, కేంద్ర జల వనరుల సైంటిస్ట్ గౌతం , ఇరిగేషన్ SE సుధీర్, ఈ ఈ ప్రవీణ్, వినయ్ బాబు, మంగ్లీ లాల్, డి ఈ, ఏ. ఈ లు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను పెంచడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి



నారాయణ పేట, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): నారాయణ పేట జిల్లా కేంద్రంలో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతు

బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా విభాగం నాయకులు ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టడానికి బదులు పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే బీసీ రిజర్వేషన్లను పెంచడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగేదని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అంశంపై అన్ని రాజకీయ పార్టీలు దూకుడుగా పోటాపోటీగా దీక్షలు, ధర్నాలు చేపడుతున్నాయి కానీ, ఆయా పార్టీల లోక్ సభ,రాజ్యసభ సభ్యులు ప్రస్తుతం నడుస్తున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఎందుకు చర్చ లేవనెత్తడం లేదని ప్రశ్నించారు, ధర్నాలు చేపట్టి మేము బీసీల పక్షపాతమని ముసలి కన్నీరు కారిస్తే సరిపోదని, 42శాతం రిజర్వేషన్ అమలు కై అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటును ముట్టడి కార్యక్రమాలు చేపట్టి రిజర్వేషన్ల పెంపకం కేంద్రాన్ని ఒప్పించాలని డిమాండ్ చేశారు. బీసీ నినాదం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే కాలం చెల్లిపోయిందని బీసీల భావోద్వేగాలతో చెలగాటమాడే రాజకీయ పార్టీలకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పుట్టగతులుండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, నియోజకవర్గం అధ్యక్షులు గణేష్ ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక మరికల్ మండల అధ్యక్షులు పోలేమాని శ్రీనివాస్ ముదిరాజ్,దామరగిద్ద మండల అధ్యక్షులు గజలప్ప, దత్తు, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలలో ప్రభుత్వం నిర్దేశించిన రుసుమే తీసుకోవాలి

**అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవు : ఈడీఎం శ్రీకాంత్ స్పష్టం**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): మీ సేవా ద్వారా అందించే పౌర సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవని ఈడీఎం శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.

## మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులకు ఆదేశాలు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): శనివారం తాడిచర్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, వైద్య సేవలు గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, శానిటేషన్ పరిస్థితులు, రికార్డుల నిర్వహణ, ఓపి రిజిస్టర్ తదితర అంశాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సమయానికి హాజరవుతున్నారా? రోగులకు తగిన వైద్యం అందించబడుతుందా అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ డెయిరీని సందర్శించిన శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్



హనుమకొండ, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): శనివారం హనుమకొండ, ములుగు రోడ్డు సమీపంలో గల విజయ తెలంగాణ డెయిరీని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డెయిరీ ప్రధాన కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలు, ఉత్పత్తి సామర్థ్యం, నాణ్యత నియంత్రణ విధానాలు మరియు విస్తరణ ప్రణాళికల గురించి సమగ్రమైన వివరణను అడిగి తెలుసుకున్నారు. దామెర మండలం లో నూతన పాల డైరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నూతన డైరీ టెక్నాలజీకి అనుగుణంగా పాల డైరీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. పాలకుల సహకారం ద్వారా డెయిరీ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. డెయిరీ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం గురించి వివరించారు.డెయిరీ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో నుండి పాల సేకరణ ప్రక్రియ, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ల ద్వారా శీతలీకరణ, ప్రక్రియకరణ కేంద్రాలలో పాల ఉత్పత్తుల తయారీ విధానం అధికారులు వివరించారు.పాల ఉత్పత్తిదారులకు మెరుగైన ధరలు, ఆహార కాన్సంట్రేట్స్ పశు ఆరోగ్య శిబిరాల ద్వారా సహకారం, ఉత్పత్తులు మార్కెటింగ్, విజయ తెలంగాణ డెయిరీ ఉత్పత్తులుగా పాలు, పెరుగు, మజ్జిగ, వెన్న, పన్నీర్, ఘీ మొదలైనవి వివరాలు తెలుసుకున్నారు.నాణ్యత నియంత్రణ ISI & FSSAI ప్రమాణాలతో నాణ్యత పరీక్షలు, హైజీన్ నిబంధనలు పాటిస్తూ ఉత్పత్తి ప్రక్రియ,డెయిరీ సామర్థ్యాన్ని పెంచేందుకు మరియు కొత్త మార్కెట్లలో విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుట.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా DRDO మేన శ్రీనివాస్, వరంగల్ DRDO కౌసల్య దేవి, విజయతెలంగాణ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డా శ్రవణ్ కుమార్ కుమార్ మరియు డెయిరీ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితక్క పిలుపు మేరకు 72 గంటల దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



ములుగు, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా జాగృతి ఆధ్వర్యంలో బీసీ ల 42% రిజర్వేషన్ అమలు కోసం 72 గంటల దీక్షను విజయవంతం చేసేఎందుకు అందరు తరలివచ్చి మద్దతు తెలిపి విజయవంతం చేయాలి ఈరోజు ములుగులో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ములుగు జిల్లా జాగృతి ఆధ్వర్యంలో 42% బీసీల రిజర్వేషన్ అమలు కోసం జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఏమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో 4,5,6 జరిగే నిరాహార దీక్షకు తెలంగాణ జాగృతి పూర్తి మద్దతుగా పోస్టర్ ఆవిష్కరణ చేయబడినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి భూపాలపల్లి జిల్లా జాగృతి అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి ములుగు జిల్లా నాయకులు అంతటి రాము,పుర్రి స్వరూప, గునిగంటి హరీష్, సందీప్, శ్రీకాంత్, విష్ణు,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్డ్ పోస్ట్ ఇకపై చరిత్ర

**భారత పోస్టల్ విభాగంలో చారిత్రాత్మక నిర్ణయం**

**రిజిస్టర్డ్ పోస్ట్ సేవలు స్పీడ్ పోస్ట్‌లో విలీనం**

**సులభతర పోస్టల్ సేవలే లక్ష్యం**

**దేశంలోని అన్ని పోస్ట్‌మాస్టర్‌లకు ఆదేశాలు**




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): భారత పోస్టల్ విభాగం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న రిజిస్టర్డ్ పోస్ట్ సేవలను స్పీడ్ పోస్ట్ సర్వీసులో విలీనం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా పోస్టల్ సేవలను మరింత వేగవంతం చేసి, వినియోగదారులకు సౌకర్యవంతంగా మార్చాలనే ఉద్దేశ్యంతో తీసుకుంది. ఈ మార్పు జూలై 31 నాటికి పూర్తి కావాలని పోస్టల్ శాఖ దేశంలోని అన్ని పోస్ట్‌మాస్టర్‌లకు ఆదేశాలు జారీ చేసింది.

**1854లో మొదలైన రిజిస్టర్డ్ పోస్ట్ సేవలు**

బ్రిటిష్ రాజ్ హయాంలో, లార్డ్ డల్హౌసీ 1854లో ఇండియా పోస్ట్ ఆఫీస్ చట్టాన్ని అమలు చేసినప్పుడు రిజిస్టర్డ్ పోస్ట్ సేవలు ప్రారంభమయ్యాయి. 171 సంవత్సరాల పాటు ఈ సేవలు ముఖ్యమైన పత్రాలు, వస్తువులను సురక్షితంగా పంపడానికి ఒక నమ్మకమైన మార్గంగా నిలిచాయి. ఇప్పుడు, ఈ చారిత్రక సేవలు స్పీడ్ పోస్ట్ సర్వీసులో భాగం కానున్నాయి.

**విలీనం వెనుక ప్రధాన కారణాలు**

కాలానికి అనుగుణంగా పోస్టల్ సేవలను ఆధునీకరించడం, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ఈ విలీనం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం. స్పీడ్ పోస్ట్‌తో రిజిస్టర్డ్ పోస్ట్‌ను కలపడం వల్ల పోస్టల్ కార్యకలాపాలు మరింత సులభతరం అవుతాయి. ఈ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, ఇతర సంస్థలు తమ నిబంధనలను జూలై 31లోగా సవరించుకోవాలని పోస్టల్ శాఖ కోరింది.

**స్పీడ్ పోస్ట్ ద్వారా లభించే ప్రయోజనాలు**

ట్రాకింగ్ సౌకర్యం: స్పీడ్ పోస్ట్ ద్వారా పంపిన పార్శిల్ లేదా పత్రాలను ఆన్‌లైన్‌లో సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఇది రిజిస్టర్డ్ పోస్ట్‌లో లేని ముఖ్యమైన సౌకర్యం.

**వేగవంతమైన డెలివరీ: స్పీడ్ పోస్ట్ సేవలు వేగవంతమైన డెలివరీకి హామీ ఇస్తాయి.**

ఒకే సేవ: ఒకే రకమైన సేవ ఉండటం వల్ల పోస్టల్ కార్యకలాపాలు మరింత సమర్ధవంతంగా మారతాయి. స్పీడ్ పోస్ట్ సేవకు రిజిస్టర్డ్ పోస్ట్ కంటే కొంత ఖర్చు ఎక్కువ అయినప్పటికీ, అది అందించే వేగం, ట్రాకింగ్ సౌకర్యం వల్ల వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ విలీనంతో, ముఖ్యమైన పత్రాలు పంపడానికి స్పీడ్ పోస్ట్ మాత్రమే అందుబాటులో ఉంటుంది.

# ఉద్యోగ క్యాలెండర్‌కు ప్రథమ వర్ధంతి




హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యోగ క్యాలెండర్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఉద్యోగ ప్రకటనలు ఎప్పుడు వెలువడేదీ, పరీక్షలు ఎప్పుడు నిర్వహించేదీ స్పష్టమైన కాలపరిమితితో కూడిన షెడ్యూల్‌ను ఆగస్టు 2న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. గ్రూప్-1, 2, 3 సర్వీసులతో పాటు పోలీసు, సింగరేణి, గురుకుల, వైద్య విభాగాల ఉద్యోగాలతో పాటు ఉపాధ్యాయ, పోలీస్ తదితర పోస్టులు ఇందులో ఉన్నాయి. అయితే సర్కార్ ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి నేటితో ఏడాది పూర్తి కావొస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ఏడాది అవుతున్న ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని నిరుద్యోగులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నిరుద్యోగులు శనివారం హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో కొంత మంది నిరుద్యోగులు తెలంగాణ ఉద్యోగ క్యాలెండర్‌కు ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కుర్చీలో తెలంగాణ ఉద్యోగ క్యాలెండర్ ప్లకార్డు పెట్టి దానికి దండ వేసి కొబ్బరికాయ కొట్టి, కుంకుమ బొట్లు, అరటి పండు, అగరుబత్తులు పెట్టి మరి వర్ధంతి పూజలు చేశారు. జాబ్ క్యాలెండర్-2024, ప్రథమ వర్ధంతి, జననం :02-08-2024, మరణం :02-08-2024, తెలంగాణ నిరుద్యోగుల ఆశల పల్లకిపై జన్మించిన నీవు, ఎస్సీ వర్గీకరణ అనే ప్రమాదానికి గురి అయ్యి అర్ధంతరంగా తనువు చాలించావు. శోకతప్త హృదయాలతో తెలంగాణ నిరుద్యోగులు' అంటూ నిరుద్యోగులు వినూత్న నిరసన తెలిపారు. ఏడాది క్రితం అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రవేశ పెట్టిన ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల కాలేదని ఈ సందర్భంగా ఓ నిరుద్యోగి మీడియాతో మాట్లాడారు. అందుకే జాబ్ క్యాలెండర్‌కు ప్రథమ వర్ధంతి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

# చెత్త సమస్యల పరిష్కారానికి వాట్సాప్ సేవలు




హైదరాబాద్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగర వాసులకు జీహెచ్‌ఎంసీ శుభవార్త చెప్పింది. భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త తొలగింపు వంటి సమస్యల పరిష్కారం కోసం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇకపై జీహెచ్‌ఎంసీ యాప్‌తో పాటు వాట్సాప్ ద్వారా నగర వాసుల నుంచి ఫిర్యాదులు తీసుకోనుంది. నగర ప్రజలకు మరింత సౌకర్యం కల్పించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. స్థానికులు వాళ్ల కాలనీల్లోని భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త తొలగింపు వంటి సమస్యలపై తక్షణమే ఫిర్యాదు చేయగలగే విధంగా ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్టు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ వెల్లడించారు.

ఇంతకు ముందు మై జీహెచ్‌ఎంసీ యాప్ ద్వారా మాత్రమే ఫిర్యాదు చేసే అవకాశం ఉండేది. అయితే సమస్యలపై మరింత వేగంగా స్పందించేందుకు ఇప్పుడు వాట్సాప్ నంబర్ 81259 66586 ను ప్రారంభించామని ఆయన తెలిపారు. పౌరులు తమ ప్రాంతంలో ఎదురవుతున్న భవన నిర్మాణ వ్యర్థాలు, గార్బేజ్ బిన్ ఓవర్‌ఫ్లో %+ఞా% పాయింట్‌ల వద్ద పేరుకొని పోయిన చెత్త తొలగింపు వంటి సమస్యల ఫోటోలు, లొకేషన్ వివరాలు ఈ నంబర్‌కు పంపించవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను అధికారులు ప తక్షణమే పరిష్కారం చూపుతారని ఆయన తెలిపారు. జీహెచ్‌ఎంసీ ప్రజల సహకారంతో పరిశుభ్ర నగర లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు.

# పీఎం కిసాన్ 20వ విడత విడుదల



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 9.7 కోట్లకు పైగా అర్హులైన రైతుల నిరీక్షణ ఎట్టకేలకు ముగిసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం (ఆగస్టు 2, 2025) రోజున పీఎం కిసాన్ 20వ విడత విడుదల చేశారు. యూపీలోని వారణాసిలో జరిగిన బహిరంగ సభలో అర్హత కలిగిన ప్రతి రైతుకు పీఎం మోదీ కిసాన్ 20వ విడత రూ. 2వేలు విడుదల చేశారు. మొత్తం రూ. 20వేల కోట్లకు పైగా నిధులను రిలీజ్ చేశారు. దీంతో దేశ వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రూ. 2వేలు చొప్పున జమ కానున్నాయి. అయితే, ఈ పథకం 19వ విడత గత ఫిబ్రవరిలో విడుదల అయిన సంగతి తెలిసిందే. అర్హత కలిగిన రైతులు వాయిదాను పొందాలంటే e-KYC మాత్రమే కాదు.. ఇతర అవసరమైన పనులను కూడా పూర్తి చేసి ఉండాలి. ఆధార్ ఆధారిత పేమెంట్, e-KYCతో పాటు భూమి విత్తనాలను తప్పనిసరి. ఈ తప్పనిసరి ప్రమాణాలను పూర్తి చేయని రైతులు పీఎం కిసాన్ పథకం ప్రయోజనాలు పొందలేరు. ఈ పథకం అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులకు eKYC తప్పనిసరి. మీరు e-KYC ప్రక్రియను 3 మార్గాల్లో పూర్తి చేయవచ్చు. ఓటీపీ ఆధారిత ఇ-కేవైసీ, బయోమెట్రిక్ ఇ-కేవైసీ, ఫేస్ అథెంటికేషన్ ద్వారా పూర్తి చేయొచ్చు.

**పీఎం కిసాన్ సమ్మాన్ లబ్ధిదారుని స్టేటస్ ఎలా చెక్ చేయాలి?**

అధికారిక వెబ్‌సైట్ (https://pmkisan.gov.in) విజిట్ చేయండి. Know Your Statusపై క్లిక్ చేయండి

మీ రిజిస్ట్రేషన్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌ను ఎంటర్ చేయండి. మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో చెక్ చేయండి.

మీ eKYC పూర్తయి ఉండాలి.

**పీఎం కిసాన్ యోజన పథకం ఏంటి? :**

2019లో తాత్కాలిక బడ్జెట్‌లో పీఎం కిసాన్ పథకం ప్రవేశపెట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద %ణదీ% పథకంగా మారింది. అర్హత కలిగిన రైతులు ప్రతి 4 నెలలకు రూ. 2వేలు చొప్పున మొత్తం ఏడాదికి రూ. 6వేలు అందుకుంటున్నారు. ఏప్రిల్-జూలై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చిలో వాయిదాలు విడుదల అవుతున్నాయి. ఈ పీఎం కిసాన్ విడతల నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది.

**పీఎం కిసాన్ 20వ వాయిదాకు ఎవరు అర్హులు? :**

భారత పౌరుడు సొంత సాగు భూమి

చిన్న లేదా సన్నకారు రైతు నెలకు రూ. 10వేలకుపైగా పెన్షనర్ కాకూడదు. ఆదాయపు పన్ను దాఖలు చేసి ఉండకూడదు సంస్థాగత భూస్వామిగా ఉండకూడదు.

**పీఎం కిసాన్ ఎలా దరఖాస్తు చేసుకోవాలి? :**

ముందుగా పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ (https://pmkisan.gov.in)కి వెళ్లండి.

New Farmer Registration పై క్లిక్ చేయండి.

మీ ఆధార్ నంబర్, క్యాప్చాను ఎంటర్ చేయండి.

వివరాలను నింపండి Yesపై క్లిక్ చేయండి. ఫారమ్‌ను పూర్తి చేసి సబ్మిట్ చేసి ప్రింటవుట్ తీసుకోండి.

ఏవైనా సందేహాలుంటే మీరు పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్‌ల (155261, 011-24300606)కు కాల్ చేయవచ్చు.

# గత పాలకుల నిర్లక్ష్యం వలన పట్టణ అభివృద్ధి వెనుకబడింది

**పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి**

**మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**



పరకాల, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): శనివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. 19వ వార్డు పరిధిలోని పాత సిఎంఎస్ గోదాం వద్ద, 14 వ వార్డు పరిధిలోని పాత మసీద్ వాడ, గంద్ర వాడలో జరుగుతున్న డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా అంచలవారిగా నగరాన్ని తలపించేలా సుందరీ కరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని, ఒక ప్రణాళిక ప్రకారం మున్సిపాలిలో శానిటేషన్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వర్షాలకు వచ్చే వరదకు అనుకూలంగా ప్రధానంగా నూతన డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. సుమారు 24 కోట్లతో పరకాల పట్టణ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, అభివృద్ధి పనులలో పట్టణ ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందులు కలగచ్చు గాని, భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అమృత్ పథకం కింద మంచినీటి వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరకాల పట్టణం వరద ముంపు నుంచి కాపాడేందుకు తీసుకోవల్సిన చర్యలతో నివేదిక రూపొందించామన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణ అభివృద్ధి వెనుకబడింది అని, తమ స్వలాభం కోసమే గత ప్రభుత్వ పాలకులు ప్రారంభించిన పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి అన్నారు. అంతకుముందు 18వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. 14 వ వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

# రేగొండ కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్





రేగొండ, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) ను ఆకస్మికంగా సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి భోజనం, వసతి, విద్యా ప్రమాణాలు, బోధన గుణనిల్వ వంటి అంశాలపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేనీ వారు ఇప్పుడు హాస్టల్స్ సందర్శించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పాఠశాలలో కొరతలున్న వసతులు, మౌలిక సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సూచించారు. భవిష్యత్‌లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గూటిజు కిష్టయ్య, pacs చైర్మన్ విజ్ఞాన్ రావు, సంబధిత అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**



వరంగల్ జిల్లా, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి మునిసిపల్, కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనల ప్రకారం కోట చెరువును, శుభ్రం చేయించాలని, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఎన్జీటీ ఆదేశించిన విధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, బయో హజార్డ్ మేనేజ్మెంట్ లను ప్రాసెసింగ్ చేసి డాక్యుమెంట్ తయారు చేసి అందజేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న లెగసీ వ్యర్థాలను టెండర్ ప్రాసెసింగ్ చేయాలని అన్నారు. ఎన్ జీ టి విధి విధానల ప్రకారం 17 ఏకరాల ల్యాండ్ ను రాంపూర్ డంప్ యార్డ్ లో నిర్వహించడం తో పాటు బయో మైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన ల్యాండ్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని నియంత్రించడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని బల్దియా కమిషనర్ తెలిపారు. హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనలను అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం త్వరలో జరిగే వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని, అందుకోసం కాలుష్య నియంత్రణ మండలి, పురపాలికల, కార్పొరేషన్ తరపు నుండి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేయాలని, నగరంలోని కాలనీ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి వినాయక విగ్రహాలను పూజించెల అవగాహన కలిగించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసేలా శిక్షణ అందజేసి వాటిని కొనుగోలు చేసేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ. సునీత, బల్దియా సి ఎం హెచ్ ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్. నర్సంపేట, వర్ధన్నపేట మునిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కేసులో కేసీఆర్ పక్కా దోషి

- కమిషన్ విచారణలో అదే తేలింది
- సొంత లాభం కోసం లక్షకోట్లు వృధా చేసిన కేసీఆర్
- అందుకు మూల్యం చెల్లించక తప్పదు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్



**సంగారెడ్డి, ఆగస్ట్ 2:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మినాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# యువతను క్రీడల వైపు మళ్లిస్తున్నాం

## అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేయత్నం

## క్రీడల యువజన సర్వీసుల మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్ 2:** యువతను క్రీడల వైపు మళ్లిస్తూ ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుటకు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు. ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వాహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, వైస్ ఛైర్మన్, ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బీసీల కోటాకు గండి
- కేంద్రం, బీజేపీపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బీసీలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బీజేపీ నేతల డిమాండ్



**హైదరాబాద్, ఆగస్ట్ 2:** రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. ఢిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20 శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్‌లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బిసిలను ఎందుకు విమర్శించారని మండిపడ్డారు. అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందన్నారు. దీనిని బిసిలు నమ్మరని అన్నారు.

# మానవత్వం చాటుకున్న స్పీకర్



**వికారాబాద్, ఆగస్టు 2 :** తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముగించుకుని వస్తుండగా, అనంతగిరి గుట్ట దిగువన బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని గుర్తించారు. వెంటనే కాన్వాయ్ ఆపి వాహనం దిగారు. బాధితుడిని పరామర్శించి అవసరమైన ప్రథమ చికిత్స అందించాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అంబులెన్స్ ను పిలిపించి గాయపడ్డ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని స్థానిక పోలీసులను స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశించారు. ప్రమాద ఘటన చూసిన వెంటనే సభాపతి కాన్వాయ్ ఆపడం, ఆయన స్పందించిన తీరు, బాధితుడికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు సభాపతి గారిని ప్రశంసించారు.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ



## రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఆగస్ట్ 2:** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు- కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి, పటాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమి ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# ఎదురుదాడితో అక్రమాలను దాచలేము!

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్‌ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధికారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్‌ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది. అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్‌ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్ని తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్‌ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్‌ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది. రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్‌ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# మోడీ స్వదేశీ వస్తు నినాదం

- ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి
- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు




**వారణాసి, ఆగస్ట్ 2:** భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మ‌రోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూదిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# మోడీ తదితరుల పేర్లు చెప్పాలని ఒత్తిడి

## మాలేగావ్ కేసులో నిర్దోషి ప్రజ్ఞా ఠాకూర్



**భోపాల్, ఆగస్ట్ 2:** మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేశారు. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. భాజపా సీనియర్ నాయకుడు రామ్ మాధవ్ సహా పలువురి పేర్లు చెప్పాలని వారు నాపై ఒత్తిడి తెచ్చారు. నన్ను హింసించారు. నన్ను ఆసుపత్రిలో అక్రమంగా నిర్బంధించారు. నేను గుజరాత్‌లో నివసించడం వల్ల ప్రధాని మోదీ పేరు కూడా చెప్పించాలని చూశారు. నేను అబద్ధాలు చెప్పాలని వారు ప్రయత్నించారు. అవి అబద్ధాలు కావడంతో నేను ఎవరి పేరు చెప్పలేదని ప్రజ్ఞ మీడియాతో మాట్లాడారు. మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీ-ఎస్ అధికారి మహబూబ్ ముజావ్ కూడా ఇలాంటి ఆరోపణలే చేసిన సంగతి తెలిసిందే. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- చెప్పారు. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందితో పాటు- రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదైంది. ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాల్లేవు అని తీర్పు వెలువరించింది.

# అత్యాచారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

## పదిలక్షల పరిహారం కూడా ఎల్లించాలని ఆదేశం

## ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

**బెంగళూరు, ఆగస్ట్ 2 :** ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ. 10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ. 7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. అత్యాచారం, లైంగిక వేధింపులు, సాక్ష్యాలను నాశనం చేయడం, అత్యాచారానికి సంబంధించిన వీడియోలను సర్కిలేట్ చేయడం వంటి ఆరోపణలపై దోషిగా తేలడంతో రేవణ్ణకు జీవిత ఖైదుతోపాటు- కోర్టు రూ. 10 లక్షల జరిమానా కూడా విధించింది. లైంగిక వేధింపులు, అత్యాచారం సమయంలో వీడియోలను రికార్డ్ చేశాడని.. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను విడుదల చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.





# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

## వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

**వారణాసి, ఆగస్ట్ 2:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ. 6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ. 2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ. 9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ. 2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదు-పాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# పట్టు బిగించిన భారత్..

రెండో ఇన్నింగ్స్ స్కోరు 396
శతకం పూర్తి చేసిన జైశ్వాల్
ఆకాశ్, జడేజా, సుందర్ సంచలన ప్రదర్శన
ఇంగ్లాండ్ లక్ష్యం 374





ఐదో టెస్టులో వరుసగా రెండో రోజు టీమిండియాదే ఆధిపత్యం. సిరీస్ కోల్పోకుండా ఉండాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది. ఇంగ్లాండ్ ముందు భారీ లక్ష్యం నిర్దేశించి విజయావకాశాలను మెరుగుపర్చుకుంది. ఛేదనలో అప్పుడే తొలి వికెట్ తీసిన గిల్ సేన్ ఇంకా 9 వికెట్లు తీయాలి. ముందుగా ఓవర్‌నైట్ స్కోరు 75/2తో శనివారం ఆట కొనసాగించిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసింది. యశస్వి జైశ్వాల్(118) సెంచరీతో కదం తొక్కాడు. ఆకాశ్ దీప్(66), జడేజా(53), వాషింగ్టన్ సుందర్(53) హాఫ్ సెంచరీలతో కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. దీంతో ఇంగ్లాండ్ ముందు 374 పరుగుల కష్టతరమైన టార్గెట్‌ను పెట్టింది. మూడో రోజే సిరాజ్ ఇంగ్లాండ్ పతనాన్ని మొదలుపెట్టాడు. ఓపెనర్ జాక్ క్రాలీ(14)ని క్లీన్ బౌల్డ్ చేశాడు. డక్కెట్(34 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 50 స్కోరు చేసింది. ఇంకా ఆ జట్టు విజయానికి 324 రన్స్ కావాలి. మ్యాచ్‌లో ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉంది. అయితే, ఆదివారమే ఫలితం తేలే అవకాశం ఉంది. ప్రస్తుతం విజయావకాశాలు భారత్‌కే ఎక్కువగా ఉన్నప్పటికీ ముప్పు అలాగే ఉంది. బౌలర్లు రాణిస్తేనే గెలుపు లాంఛనమవుతుంది.

**అండగా నిలిచిన జైశ్వాల్**

రాహుల్(7), సుదర్శన్(11) నిరాశపర్చడంతో రెండో ఇన్నింగ్స్ భారత్‌కు అంత సులభంగా ఉండదని అభిమానులు భావించారు. కానీ, ఓపెనర్ యశస్వి జైశ్వాల్ జట్టుకు అండగా నిలిచాడు. శుక్రవారమే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన అతను శనివారం కూడా చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతన్ని అవుట్ చేసేందుకు ఇంగ్లాండ్ రచించిన వ్యూహాలు తిప్పికొట్టాడు. సింగిల్స్ తీస్తూనే చెత్త బంతులను బౌండరీలకు తరలించాడు. ఆకాశ్ దీప్‌తో కలిసి మూడో వికెట్‌కు 107 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును ట్రాక్‌లో పెట్టాడు. ఆ తర్వాత గిల్(11), కరుణ్ నాయర్(17) నిరాశపర్చినప్పటికీ జైశ్వాల్ భారత్‌ను కష్టాల్లోకి వెళ్లకుండా చూశాడు. జడేజాతో కలిసి 44 పరుగుల విలువైన పార్ట్‌నర్‌షిప్ జత చేశాడు. ఈ క్రమంలోనే ఈ సిరీస్‌లో రెండో శతకాన్ని పూర్తి చేశాడు. 164 బంతుల్లో 118 రన్స్ చేశాడు.

**ఆకాశ్, జడేజా, సుందర్ కూడా..**

ఒక ఎండ్‌లో జైశ్వాల్ జట్టుకు అండగా నిలిస్తే.. మరో ఎండ్‌లో ఆకాశ్ దీప్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ కూడా సంచలన ప్రదర్శన చేశారు. ఎవరూ ఊహించని విధంగా 4వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఆకాశ్ దీప్ తనలోని బ్యాటర్‌ను చూపించాడు. ఇంగ్లాంబ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని క్రీజులో పాతుకపోయాడు. జైశ్వాల్‌తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడిన అతను 94 బంతుల్లో 66 రన్స్ చేశాడు. ఆకాశ్ దీప్ అవుటైన స్వల్ప వ్యవధిలోనే గిల్, కరుణ్ నాయర్ కూడా పెవిలియన్ చేరడంతో భారత్ తడబడింది. అప్పుడు రవీంద్ర జడేజా మరోసారి జట్టును ఆదుకున్నాడు. జైశ్వాల్, ధ్రువ్ జురెల్‌లతో కలిసి విలువైన భాగస్వామ్యాలను నెలకొల్పాడు. అయితే, జోష్ టంగ్ బౌలింగ్‌లో అతను అవుటయ్యాడు. ఇక, చివర్లో వాషింగ్టన్ సుందర్ మెరుపులు మెరిపించాడు. గత మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన సుందర్ ఈ మ్యాచ్‌లోనూ సత్తాచాటాడు. నాలుగేసి ఫోర్లు, సిక్సర్లు కొట్టిన అతను 46 బంతుల్లోనే 53 పరుగులు చేశాడు. జోష్ టంగ్ బౌలింగ్‌లోనే సుందర్ అవుటవడంతో భారత్ ఆట ముగిసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 5 వికెట్లతో రాణించగా.. అట్కిన్సన్ 3, ఓవర్టన్ 2 వికెట్లు తీశారు.

**374.. ఇంగ్లాండ్‌కు కష్టమే**

374 పరుగుల లక్ష్యం ఛేదించడం ఇంగ్లాండ్‌కు అంత సులభం కాదు. ఇప్పటివరకు ఓవల్ స్టేడియంలో హయ్యెస్ట్ చేజింగ్ చేసిన స్కోరు 263. చేజింగ్ చేసిన జట్టు ఇంగ్లాండే(1902లో ఆస్ట్రేలియాపై. గతేడాది ఇంగ్లాండ్ పెట్టిన 219 పరుగుల టార్గెట్‌ను శ్రీలంక ఛేదించింది. అలాగే, ఈ స్టేడియంలో ఇంగ్లాండ్ నాలుగో ఇన్నింగ్స్‌లో చేసిన అత్యధిక స్కోరు 369. అది కూడా భారత్‌పై. 2007లో ఆ మ్యాచ్ డ్రా అయ్యింది. పిచ్ బౌలర్లకు అనుకూలిస్తున్న నేపథ్యంలో ఛేదన ఇంగ్లాండ్ కష్టతరం కానుంది.

# ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనత

## చరిత్ర సృష్టించిన మహమ్మద్ సిరాజ్



టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సార్లు 4 వికెట్ల ఘనతను అందుకున్న భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను జస్‌ప్రీత్ బుమ్రా రికార్డ్‌ను అధిగమించాడు. ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో నాలుగు వికెట్లు తీయడం ద్వారా సిరాజ్(4/86) ఈ ఫీట్ సాధించాడు. అంతేకాకుండా వకార్ యూనిస్ తర్వాత ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక నాలుగు వికెట్ల ఘనతను అందుకున్న ఆసియా బౌలర్‌గా కూడా నిలిచాడు. వకార్ యూనిస్ ఇంగ్లండ్ గడ్డపై 6 సార్లు నాలుగు వికెట్ల ఘనతను అందుకున్నాడు. సిరాజ్ ఐదు సార్లు నాలుగు వికెట్లు పడగొట్టగా.. బుమ్రా నాలుగు సార్లు నాలుగు వికెట్ల ఘనతను సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల మైలురాయి అందుకున్న సిరాజ్.. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 118 వికెట్లు తీసిన సిరాజ్.. వన్డేల్లో 71, టీ20ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 203 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్ 201 వికెట్ల రికార్డ్‌ను అధిగమించాడు. టెస్ట్‌ల్లో 46 వికెట్లు తీసిన సచిన్.. వన్డేల్లో 154, టీ20ల్లో ఓ వికెట్ పడగొట్టాడు. ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ కీలక వికెట్లు పడగొట్టాడు. ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్‌లను పెవిలియన్ చేర్చి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు సిరాజ్ 9 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడిన ఏకైక పేస్ బౌలర్ కూడా సిరాజే. ఇంగ్లండ్ తరఫున క్రిస్ వోక్స్ ఐదు టెస్ట్‌లు ఆడగా.. చివరి మ్యాచ్ మధ్యలోనే గాయంతో దూరమయ్యాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటవ్వగా.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసింది. 27 పరుగుల లోటు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 75/2తో నిలిచింది. క్రీజులో యశస్వి జైస్వాల్(51 బ్యాటింగ్)తో పాటు ఆకాష్ దీప్(4) ఉన్నాడు.

# సచిన్ రికార్డును బద్ధలు కొట్టిన జో రూట్

ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు. ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 51 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు, అతనికి నైట్‌వాచ్‌మ్యాన్ ఆకాశ్‌దీప్ సింగ్ తోడుగా ఉన్నాడు. అంతకుముందు, ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. ఓవల్ పిచ్ బ్యాట్స్‌మెన్‌లకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు, కాబట్టి జో రూట్‌కు రికీ పాంటింగ్ రికార్డును బద్దలు కొట్టడానికి ఇది ఒక మంచి అవకాశం. అతను గనుక రెండో ఇన్నింగ్స్‌లో కూడా రాణిస్తే, టెస్ట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు అతని పేరు మీద నమోదు అవుతుంది.

# 2025 ఆసియా కప్‌లో బుమ్రా ఆడటం కష్టమే




భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేడు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్‌కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు. వర్క్‌లోడ్ కింద జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. “ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి” అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నివేదికలో ఉటంకిస్తూ, “ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు” అని పీటీఐ పేర్కొంది.



# మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి

## రిలేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం

### విడాలకుపై తొలిసారి స్పందించిన చాహల్

టీమ్‌ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు ధన శ్రీ వర్మతో విడాకుల విషయంపై మాట్లాడాడు. రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న చాహల్ తన విడాకులకు గల కారణాలు వెల్లడించాడు. ఈ నిర్ణయం ఒక్కరోజులో తీసుకుంది కాదని, చాలా ఆలోచించిన తర్వాతే తాను ధన శ్రీతో విడిపోయినట్లు చెప్పుకొచ్చాడు. “వివాహ బంధానికి స్వస్తి చెప్పి, విడాకులు తీసుకోవాలన్న ఆలోచన మా ఇద్దరికీ ఉండేది. అయితే ఈ విషయం ఆఖరి వరకూ గోప్యంగానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. మా పర్సనల్ లైఫ్ గురించి బయట పెట్టకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. అంతేకాదు మా ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చాలాకాలం బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగానే కనిపించాం”“మేమిద్దరం మా పర్సనల్ కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. అందుకే రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వలేకపోయాం. మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి. ఇద్దరి ఆశయాలు, ఆలోచనలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో లేనప్పుడు రిలేషన్‌షిప్‌పై ఎఫెక్ట్ పడుతుంది. రిలేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం. ఒకరు కోపంగా ఉన్నప్పుడు, ఇంకొకరు సైలెంట్‌గా వాళ్లు చెప్పింది వినాలి. ఒక్కోసారి ఇద్దరి వ్యక్తుల వ్యక్తిత్వాలు మ్యాచ్ అవ్వవు” ‘కెరీర్‌లోపై సీరియస్‌గా ఉన్నప్పుడు భాగస్వామికి సమయం ఇవ్వడం కష్టం అవుతుంది. ఆ పరిస్థితులను మరొకరు అర్థం చేసుకోవాలి. నేను టీమ్‌ఇండియాకు ఆడుతున్నా, ఆమె తన ప్రొఫెషన్‌లో ఉంది. ఇలా 1-2 సంవత్సరాలు కొనసాగింది. ప్రతీ ఒక్కరికీ తమ కెరీర్‌లో పర్సనల్ గోల్స్ ఉంటాయి. ఓ భాగస్వామిగా ఇద్దరూ పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. నువ్వు ఏదో సాధించాలని 18-20 ఏళ్లుగా కష్టపడుతుంటే, ఆ కలను రిలేషన్‌షిప్ కోసం వదులుకోకూడదు” అని చాహల్ పేర్కొన్నాడు. అలాగే ధన శ్రీతో విడిపోయిన తర్వాత తనను మోసగాడు అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని చాహల్ గుర్తుచేసుకున్నాడు. ఆ సయమంలో కొన్నిసార్లు తనకు సూసైడ్ ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపాడు. “డివోర్స్ తర్వాత చాలామంది నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నేనెప్పుడూ ఎవరిని కూడా మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని నేను. నాలాంటి వ్యక్తిని మీరు చూడరు. నా విషయంలో కొంతమందికి ఏం జరిగిందో మాత్రం నాకు తెలియదు. కానీ నన్ను తప్పుబట్టారు”“చాలామంది విమర్శించారు కూడా. మోసగాడు అంటూ కామెంట్లు కూడా చేశారు. నాకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితోనే కలిసి పెరిగాను. మహిళలను ఎలా గౌరవించాలనేది, నా తల్లిదండ్రులు నేర్పారు. నాకు సంస్కారం ఉంది. కానీ, నా పేరును ఇతరులతో లింక్ చేసి, వాళ్ల వ్యూస్ కోసం చాలా కథనాలు రాశారు. అలాంటి సమయంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యా. రోజులో 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. దేనిపైనా ఏకాగ్రత పెట్టలేకపోయాను. దీంతో నా ఫ్రెండ్స్?తో కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలు కూడా షేర్ చేసుకున్నా” అని చాహల్ చెప్పుకొచ్చాడు.



## అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు



71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

## ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోమ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.

## చెప్పు తెగుద్ది..
### అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్

టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు-చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



## రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది
### కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగిందన్నారు. గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు-ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు. ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించు కున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుందని వివరించాడు.

## దూసుకుపోతున్న సైయారా మూవీ
### సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి

అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463